

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 114 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ బుధవారం 4 -12-2024 వెల: 5/రూ -

# న్యూయార్క్‌తో పోటీ

- హైదరాబాద్‌లో అభివృద్ధి పనులకు రూ. లక్షన్నర కోట్లు
- రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి: సీఎం రేవంత్
- చెన్నై, బెంగళూరు వంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దు
- ఆదిమానవుల్లా మారుదామా.. ఆధునికంగా బతుకుదామా?
- రోజుకు 18 గంటలు పనిచేసే బాధ్యత తీసుకుంటా..
- మేమేం చేస్తున్నా ప్రతిపక్షాలు అడ్డుకుంటామంటే కుదరదు



హైదరాబాద్: దేశంలో ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా నగరాలు కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌లతో నివాసయోగ్యం కాకుండా పోతున్నాయని.. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా ఉండాలంటే నగర అభివృద్ధితోపాటు మూసీ ప్రక్షాళన జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాలుష్యాన్ని తొలగించలేని పరిస్థితితో అడవుల్లోకి వెళ్లి మళ్లీ ఆది మానవుల్లా బతకాలా? ఆధునిక నగరంలో అధునాతనంగా జీవించాలా? అన్నది ఆలోచించుకోవాలని కోరారు. నాలుగున్నరేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తే... ప్రపంచ పెట్టుబడులకు వేదికగా అద్భుత నగరం రూపుదిద్దుకుంటుందని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన టోక్యో, న్యూయార్క్, సింగపూర్ నగరాలతో పోటీపడతామని ప్రకటించారు. కాంగ్రెస్ ఏడాది ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 'హైదరాబాద్ రైజింగ్'పేరిట హెచ్ఎండీఏ మైదానంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు రూ.7 వేల కోట్ల విలువైన పనులకు సీఎం రేవంత్ వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మాట్లాడారు. సీఎం ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే... "మూసీలో పారిశ్రామిక వ్యర్థాలు, మనుషులు, పశువుల కళేబరాలు కొట్టుకొస్తున్నాయి. అలాంటి మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీలకు కనీస అవగాహన లేదా? హైదరాబాద్ ప్రపంచంతో పోటీపడాలంటే రీజనల్, రేడియల్ రోడ్లు, ఫ్లైఓవర్లు, ఎస్టీపీలు, కృష్ణా, గోదావరి జలాలు,

2లో



## ప్రభుత్వ వైఫల్యాలపై 7న చార్జిషీట్

- సీఎం రేవంత్ నిజ స్వరూపాన్ని ప్రజల ముందుంచుతాం: హరీశ్‌రావు
- ప్రజలను వంచించడం, మోసగించడమే ఆయన నైజం
- ఏడాదిగా ఫిరాయింపులు, దబాయింపులు, బుకాయింపులే తప్ప చేసిందేమీ లేదు
- రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని మండిపాటు
- 'రేవంత్ ఆణిముత్యాలు' అంటూ వీడియో క్లిప్పింగులు విడుదల

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి రెండు నాలుకల మనిషి అని, అలాంటి వ్యక్తిత్వం కలిగిన వారు ప్రజలను నిలువునా ముంచేస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు. పూటకో రకంగా మాట్లాడే విద్యలో రేవంత్ పీహెచ్‌డీ చేశాడని ఎద్దేవా చేశారు. రేవంత్ నిజ స్వరూపాన్ని ప్రజల ముందు పెట్టాలన్నదే తన ప్రయత్నమని చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఈ నెల 7న ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ సవివర చార్జిషీట్ విడుదల చేస్తామని ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు మహమూద్ అలీ, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్‌రెడ్డి, మధుసూదనాచారి,

2లో



## సంభల్ హింస వెనక కుట్ర!

- యూపీలో ఉప ఎన్నికల నేపథ్యంలో వివాదం
- మతసామరస్యాన్ని దెబ్బతీస్తోన్న బీజేపీ
- లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ విమర్శ
- అదానీ అంశంపై పార్లమెంటు ప్రాంగణంలో విపక్ష ఎంపీల నిరసన

న్యూఢిల్లీ, :యూపీలోని సంభల్‌లో చెలరేగిన హింస వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, బీజేపీ జపిస్తున్న 'తవ్వకాల మంత్రం' దేశంలో మతసామరస్యాన్ని దారుణంగా దెబ్బతీస్తోందని సమాజ్‌వాదీపార్టీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. యూపీలో ఇటీవలి ఉప ఎన్నికల నేపథ్యంలోనే.. సంభల్‌లో మసీదు వివాదాన్ని ముందుకు తీసుకొచ్చారన్నారు. ఈ మేరకు మంగళవారం లోక్‌సభలో అఖిలేశ్ మాట్లాడారు. 'నవంబరు 13వ తేదీన జరగాల్సిన యూపీ ఉప ఎన్నికలను నవంబరు 20వ తేదీకి వాయిదా

2లో

## హిందీ నేర్చుకుంటానంటే ఎగతాళి

న్యూఢిల్లీ, డిసెంబరు 3: విద్యార్థి దశలో తాను హిందీ నేర్చుకుంటానంటే ఎగతాళి చేసేవారిని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల చెప్పారు. తన చిన్నతనంలో తమిళనాడులో నెలకొన్న పరిస్థితులను మంగళవారం ఆమె లోక్‌సభలో గుర్తుకు తెచ్చుకున్నారు. బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు హిందీ వినియోగంపై ఆమెను ఇరుకున పెట్టే ప్రశ్నలు వేశారు. దీనిపై ఆమె సమాధానం ఇస్తూ.. 'తమిళనాడులో ఉంటూ ఉత్తరాది భాష నేర్చుకుంటుందట అంటూ వీధుల్లోనే నన్ను ఎగతాళి చేసేవారు. హిందీ, సంస్కృతాలను విదేశీ భాషలుగా భావించేవారు. నన్నయితే 'వం?ధేరి' (పరదేశి) అనేవారు. హిందీని బలవంతంగా రుద్దవద్దని అంటున్నారు..సరే! మరి, హిందీ నేర్చుకోవాలన్న నా ప్రాథమిక హక్కును ఎలా అణచివేస్తారు" అని విపక్ష సభ్యులను ప్రశ్నించారు.

# బెదిరించి, భయపెట్టి కొట్టేశారు!



- కాకినాడ పోర్టు, సెజ్‌లను మా నుంచి లాక్కున్నారు
- సీఐడీకి వాటి యజమాని కేవీరావు ఫిర్యాదు
- నాడు కుట్రపూరితంగా 'తనిఖీల' నాటకం
- రూ.994 కోట్లు ఎగ్గొట్టినట్లు తప్పుడు నివేదిక
- వైవీ తనయుడు విక్రాంత్‌తో మాట్లాడాలని సాయిరెడ్డి ఫోన్.. వాటాలు వదులుకోకుంటే జైలుకే అన్న విక్రాంత్
- పోర్టులో 2500 కోట్ల విలువైన మా వాటాకు 494 కోట్లు

అమరావతి: బెదిరించడం, భయపెట్టడం, వేధించడం... గత్యంతరంలేని పరిస్థితుల్లోకి నెట్టి భారీ ప్రాజెక్టులను కారుచౌకగా దక్కించుకోవడం! వైసీపీ జమానాలో జరిగిన తంతు ఇది! కాకినాడ పోర్టు, కాకినాడ సెజ్ కూడా ఇలాగే చేతులు మారినట్లు ఇప్పటికే బలమైన అనుమానాలున్నాయి. ఇప్పుడు... స్వయంగా బాధితుడు కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీరావు) నోరు తెరిచారు. నాడు జరిగిన అన్యాయంపై సీఐడీకి ఫిర్యాదు చేశారు. భయపెట్టి, బెదిరించి మరీ తమ ఆస్తులు కొల్లగొట్టిన వైనాన్ని పూసగుచ్చినట్లు వివరించారు. పోర్టు, సెజ్ 'అరబిందో'కు అప్పనంగా దక్కిన తీరు గురించి తెలిపారు. "2500 కోట్ల వాటాను 494కోట్లకు లాక్కున్నారు. సెజ్‌లో నా వాటా విలువ 1109కోట్లు! దానిని కేవలం 12కోట్ల రూపాయలకు లాగేసుకున్నారు. నిజాయితీగా వ్యాపారం చేశాం. ప్రభుత్వానికి రూపాయి ఎగ్గొట్టలేదు. అయినా... తీరని అన్యాయం చేశారు"

2లో

# స్పోర్ట్స్ హాస్టల్లు పునరుద్ధరణకు చర్యలు...



- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి.
- పాడిపంటల్లాగానే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నాయి ..
- టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.
- ఇందిరా మహిళా శక్తి పథకం కింద 8 గ్రూపులకు రెండు కోట్ల పాయలు ...
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2లో

# ఎకరం తిరిగివ్వాలని నాగమణి ఒత్తిడి చేయడంతోనే!

- పోలీసుల అదుపులో నిందితుడు పరమేశ్
- కులాంతర వివాహం, ఆస్తి తగాదాతోనే మహిళా కానిస్టేబుల్ హత్య
- నిందితుడు పరమేశ్‌కు సహకరించిన స్నేహితుడు శివ
- నాగమణి కదలికలపై ఫోన్లో పరమేశ్‌కు సమాచారం



2లో

## ప్రభుత్వ వైఫల్యాలపై 7న చార్జిషీట్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, చిరుమర్తి లింగయ్య తదితరులతో కలసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'గత ఏడాది పాలనలో సీఎం ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పట్టే ఆణిముత్యాలు' అంటూ వివిధ అంశాలపై రేవంత్ చేసిన ప్రకటనల వీడియో క్లిప్పింగులను హరీశ్‌రావు విడుదల చేశారు. తెలంగాణ ప్రజలను మోసగించడం, వంచించడం రేవంత్ నైజమని హరీశ్ విమర్శించారు. ఏడాది నుంచి ఫిరాయింపులు, దబాయింపులు, బుకాయింపులతో పాలన సాగుతోందని.. సీఎం అపరిచితుడిలా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మూడో పంటకు రైతు బంధు ఇవ్వాలని... కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని ప్రకటించిన రేవంత్ ప్రస్తుతం మాట మార్చారని ఆరోపించారు. 'బతుకమ్మ చీరల పథకం, ఎల్‌ఆర్‌ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కుల సర్వే, ఆక్రమణల కూల్చివేతలు వంటి అంశాలపై రేవంత్ మాటలు మారుస్తున్నారు. ఏక్ పోలీసు విధానం, మద్యం, కాళేశ్వరం ప్రాజెక్టు తదితర అంశాలపై రేవంత్ మాటలు మార్చారు. పచ్చ పార్టీలో ఉన్నప్పుడు సోనియాను బలిదేవత అన్నారు.. ఇప్పుడు అమ్మ అంటున్నారు. రేవంత్ అవసరమొస్తే కాళ్లు పట్టగలడు, అవసరం తీరిన తర్వాత కాళ్లు లాగగలడు.." అని హరీశ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని చెప్పిందని... గత ఏడాది పాలనలో నిర్బంధాలు, అణచివేతలు, లాఠీచార్జీలు, కంచెలు, ఆంక్షలు నిత్యకృత్యం అయ్యాయని హరీశ్ ఆరోపించారు. న్యాయం కావాలని రోడ్డెక్కిన నిరుద్యోగులపై కేసులు, లగచర్ల గిరిజనులపై దాడులు ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరిట ప్రజాస్వామ్య హననానికి పాల్పడుతున్నారని.. రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను కాలరాసి, రాక్షస పాలన కొనసాగిస్తురని మండిపడ్డారు. విపక్ష నేతగా నక్సలైట్లపై మొసలి కన్నీరు కార్చిన రేవంత్.. బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు.

## బెదిరించి, భయపెట్టి కొట్టేశారు!

(మొదటి పేజీ తరువాయి)

అని సెజ్, పోర్టు ఏర్పాటు చేసిన 'కాకినాడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్' యజమాని కేవీ రావు(65) సీఐడీ అదనపు డీజీకి ఫిర్యాదు చేశారు. ఈ అన్యాయం ఏమిటని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మొరపెట్టుకోగా... వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి చెప్పినట్లు చెయ్యమన్నారని, కనీసం తన మాట వినలేదని తెలిపారు. కేవీ రావు 1999లో రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాకినాడ పోర్టును అభివృద్ధి చేశారు. జీఎంఆర్‌తో కలిసి కాకినాడ సెజ్‌ను స్థాపించారు. దీని కోసం ఆయన 'కాకినాడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్'ను ఏర్పాటు చేశారు. తన కంపెనీ ఆదాయంలో 22శాతం ప్రభుత్వానికి చెల్లించేలా అప్పట్లో ఒప్పందం కుదిరింది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేదాకా అంతా సాఫీగా సాగింది. ఆ తర్వాతే ఇబ్బందులు మొదలయ్యాయి. దీనిపై ఆయన సీఐడీ అధిపతికి పది పేజీల ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు మంగళగిరి సీఐడీ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు.

**ఇదీ కేవీరావు ఫిర్యాదు...**

జగన్ సీఎం కాగానే... కాకినాడ సీ పోర్టు లిమిటెడ్‌కు రాష్ట్ర సర్కారుతో ఇక్కట్లు మొదలయ్యాయి. మారిటైమ్ బోర్డు సహకారం కరువైంది. చెన్నైకి చెందిన శ్రీధర్ అండ్ సంతానం కంపెనీతో ప్రత్యేక ఆడిట్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం నుంచి సమాచారం వచ్చింది. ముంబైకి చెందిన మరో సంస్థతోనూ ఆడిట్ అంటూ సమాచారం ఇచ్చారు. రెండు సంస్థలకూ మేం సహకరించాం. రికార్డులన్నీ వారి ముందుంచాం. కానీ... మా సంస్థ ప్రభుత్వానికి 994కోట్ల రూపాయలు ఎగ్గొట్టినట్లు ఆడిట్ కంపెనీ వైసీపీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఇదే సమయంలో... మాకు విజయసాయి రెడ్డి ఫోన్ చేశారు. జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డిని కలవాలని సూచించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న విక్రాంత్ ఇంటికెళ్లి కలిసి మాట్లాడగా.. "మీరు ప్రభుత్వానికి వెయ్యి కోట్లు ఎగ్గొట్టారు. మొత్తం కుటుంబం జైలుకు వెళ్లకూడదు అనుకుంటే మీ కంపెనీ షేర్లన్నీ విక్రయించేయండి" అని చెప్పారు. మేము 1999 నుంచి వ్యాపారం చేస్తున్నామని, ఎక్కడా రూపాయి కూడా ప్రభుత్వానికి ఎగ్గొట్టలేదని చెప్పగా... "ఇది నా మాట కాదు.

## పుష్ప-2 టికెట్ ధరలపై స్టే ఇవ్వలేం

హైదరాబాద్,:దేశవ్యాప్తంగా క్రేజ్ సంతరించుకున్న పుష్ప-2 టికెట్ ధరలను భారీగా పెంచడంపై తక్షణం స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వమే స్వయంగా అనుమతిస్తే తామేం చేయగలమని ప్రశ్నించింది. అయితే కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటే అవుతున్న ఖర్చుపై ఆందోళన వ్యక్తం చేసింది. పది మంది సినిమాకు వెళ్తే రూ.8 వేలు ఖర్చవుతోందని వ్యాఖ్యానించింది. అర్ధరాత్రి, తెల్లవారు జామున ప్రదర్శిస్తున్న బెనిఫిట్ షోలకు పిల్లలు వెళ్తే వారికి వచ్చే అనారోగ్యం పరిస్థితేంటని ప్రశ్నించింది. ప్రభుత్వ భూములు తీసుకుని నిర్మించిన థియేటర్లు, ఆస్పత్రులు రాయితీలు ఇస్తామని ఒప్పందాలు చేసుకుని వాటిని అమలు చేయడం లేదని వ్యాఖ్యానించింది. పుష్ప%-%2 సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడంతోపాటు అర్ధరాత్రి ఒంటి గంటకు, తెల్లవారు జామున 4 గంటలకు ఆరు, ఏడు షోల ప్రదర్శనకు అనుతివ్వడం అక్రమమని, ప్రభుత్వానికి ఆ అధికారం లేదని పేర్కొంటూ చందానగర్‌కు చెందిన సతీశ్ కమాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది పి.శ్రీనివాస్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. టికెట్ రేట్లపై అదనంగా వసూళ్లకు అనుమతినివ్వడం అక్రమమని తెలిపారు. పెంచిన ఆదాయం దానధర్మాలకు ఇవ్వడం లేదని, నిర్మాత జేబుల్లోకి వెళ్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో అర్ధరాత్రి, తెల్లవారు జామున అదనపు షోలు ప్రమాదకరమని పేర్కొన్నారు. మైత్రీ మూవీస్ తరపున న్యాయవాది వాదిస్తూ చాలా ఎక్కువ బడ్జెట్ పెట్టి తీసిన సినిమా అని, నిర్మాత నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కొద్దిరోజులపాటు ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందని తెలిపారు. బెనిఫిట్ షోలు కేవలం అభిమానుల కోసం మాత్రమేనని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా మైత్రీ మూవీస్‌కు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, పుష్ప-2 సినిమా ద్వారా స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని, సమాజానికి చెడు సందేశం ఇస్తున్న సినిమాను అడ్డుకోవాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన సరారపు శ్రీశైలం అనే వ్యక్తి హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య.. సెన్సార్ బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాత సినిమాను అడ్డుకోవాలని కోరడం ద్వారా పిటిషనర్ కోర్టు టైం వృథా చేశారంటూ జరిమానా విధించారు.

# స్పోర్ట్స్ హాస్టల్లు పునరుద్ధరణకు చర్యలు...



(మొదటి పేజీ తరువాయి)

**సంగారెడ్డి ,డిసెంబర్ 03:** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు అనుసంధానంగా ప్రజా కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటుంన్నారని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు . ప్రజాపాల విజయ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అంబేద్కర్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో మంగళవారం అర్బన్ డే కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, టి జి ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం తో ముందుకెళ్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. -యువతకు నిరుద్యోగులకు 50 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత భారతదేశంలో ఈ రాష్ట్రానికి తప్ప ఎక్కడా లేదని పేర్కొన్నారు .గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో లక్ష పైగా ఉద్యోగాలు ఇవ్వలేకపోయారన్నారు. -నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 52 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ 4000 రూపాయల పింఛన్లను కూడా అతి త్వరలో నే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు . టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మీద 7 లక్షల కోట్లకు, ఒక సంవత్సరానికి కట్టిన కిస్తూ 60 వేల కోట్ల రూపాయలన్నారు. ఒకవేళ అవే గనుక మిగిలి ఉంటె ఈవేళ మహిళలకు ఇచ్చేటువంటి 2500 పథకం, అయిపోతుండే అదేవిధంగా 4000 రూపాయల పింఛన్ కూడా పూర్తవుతా ఉండే, దాంతోపాటు ఇంకా ఎన్నో పథకాలు అమలై ఏది ఉందేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు కిస్తీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కారు చెల్లిస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం సంవత్సరంలోపే రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. అలాగే వచ్చేయడాదిలో 7500 రుణమాఫీ చేయబోతున్నామన్నారు. పేద విద్యార్థులకు ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని అన్నారు . గత పది సంవత్సరాలలో స్పోర్ట్స్ అనేదే లేకుండా గత పాలకులు చేశారన్నారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. -స్పోర్ట్స్ స్కూల్ లను తీసుకురాబోతున్నామని, స్పోర్ట్స్ అకాడమీలను పెంచుతున్నామని అన్నారు. -స్పోర్ట్స్ హాస్టల్లో కూడా పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామన్నారు.టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... పాడిపంటల్లాగానే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నందున ప్రతి ఇంటా ప్రజాపాలన విజయోత్సవాలు ఒక పండుగలా జరుపుకోవాలని అన్నారు . మహిళ ఆర్థికంగా ఎదిగితేనే ఇల్లు ,ఊరు ,దేశం బాగుపడుతుందన్నారు . ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వంపై చెప్పుడు మాటలు వినవద్దని అన్నారు. మహిళా సంఘాలకు తోడ్పాడునందించే విధంగా ప్రభుత్వం పథకాలను రూపొందించింది అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానిది అందుకు అనుగుణంగా మహిళలు సొంతంగా వ్యాపార యూనిట్స్ లను నెలకొల్పి అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహిళలు ముందుకు వచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం కింద యూనిట్స్ నెలకొల్పి ఉపాధి పొందాలన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ తోడ్పాటున అందించాలని అన్నారు . పట్టణ పట్టణాన్ని శుభ్రంగా ఉంచే విధంగా సహకరించాలని పట్టణంలో పచ్చదనం అభివృద్ధి పరచడంలో ప్రజలు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం కింద 8 గ్రూపులకు రెండు కోట్ల పాయలను , 24 మంది వీధి వ్యాపారులకు ఐదు లక్షల రూపాయల చెక్కులను అందించారు. ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులను సన్మానించారు, మహిళా శక్తి సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్, వార్డ్ కౌన్సిలర్లు, మహిళా శక్తి సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంభల్ హింస వెనక కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

వేశారు. షాహీ జామామసీదులో సర్వే జరపాలంటూ దాఖలైన పిటిషన్ మీద.. మసీదు కమిటీ వాదనలు సైతం వినకుండా సర్వేకు అనుకూలంగా నవంబరు 19న స్థానిక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొన్ని గంటల్లోనే అధికారులు అక్కడికి చేరుకొని సర్వే జరిపారు. మసీదులోని వారందరూ సహకరించారు. 29న కోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కానీ, 24న అధికారులు మరోసారి సర్వే జరుపుతామంటూ మసీదుకు వచ్చారు. కోర్టు ఉత్తర్వులు లేకుండా ఎలా జరుపుతారంటూ.. ముస్లిం సంఘాలు అభ్యంతరం తెలిపాయి. అయినప్పటికీ, అధికారులు నిరంకుశంగా సర్వే జరిపారు. ఈ సందర్భంగా ఓ పోలీసు అధికారి స్థానికులను దుర్భాషలాడుతూ లాఠీచార్జికి ఆదేశించారు. కోపోద్రిక్తులైన యువకులు కొందరు రాళ్లు విసిరారు. దీంతో పోలీసులు కాల్పులు జరిపి ఐదుగురిని చంపివేశారు' అని అఖిలేశ్ తెలిపారు. అమాయకులను పొట్టనపెట్టుకున్న పోలీసులను ఉద్యోగాల్లోంచి తొలగించి, వారిపై హత్య కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో యూపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందని, ముస్లింలను పలు ప్రాంతాల్లో ఓటు వేయకుండా అడ్డుకున్నారని.. ఇదంతా బయటకు రావొద్దనే ఉద్దేశంతోనే సంభల్‌లో హింసను రెచ్చగొట్టారని ఆరోపించారు. అంతకుముందు, సంభల్ అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. కొద్దిసేపు వాకౌట్ చేశారు. కాగా మంగళవారం సైతం ఆదానీ అంశంపై విపక్షాలు పట్టుబట్టాయి. ప్రశ్నోత్తరాలను ప్రారంభిస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా చెప్పగానే ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. అదానీ అంశంపై తక్షణమే చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీనికి స్పీకర్ అంగీకరించకపోవడంతో నిరసన వ్యక్తంచేస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. అనంతరం పార్లమెంట్ ప్రాంగణంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఇండియా కూటమి పార్టీలైన ఎస్పీ, టీఎంసీ పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. ప్రశ్నోత్తరాల సమయంలో విపక్ష సభ్యులు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో స్పీకర్ ఓంబిర్లా అసహనం వ్యక్తం చేశారు. వాయిదాల కారణంగా సభ కార్యకలాపాలకు అంతరాయం కలిగితే, ఆ సమయాన్ని భర్తీ చేయడానికి వారాంతాల్లోనూ సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని సభ్యులను హెచ్చరించారు. సభ కార్యకలాపాలను వాయిదా వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## న్యూయార్క్‌తో పోటీ: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో విస్తరణ అవసరం. వాటికి రూ. లక్షన్నర కోట్లు కావాలి. ఆ నిధులు నాలుగున్నరేళ్లలో ఖర్చు చేస్తే అద్భుత నగరంగా, ప్రపంచ పెట్టుబడులకు వేదికగా అవుతుంది. ఇందుకు కేంద్రం సహకరించాలి.

**నగర అభివృద్ధి అంతా కాంగ్రెస్‌తోనే..**

హైదరాబాద్ అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హైటెక్‌సిటీకి శిలాఫలకం వేస్తే... టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నిర్మాణం పూర్తిచేసి ఐటీ కంపెనీలు తెచ్చారు. తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి ఐటీ కంపెనీలను కొనసాగించడమేకాక ఔటర్ రింగ్ రోడ్‌ను, అంతర్జాతీయ ఎయిర్ పోర్టును, ఫార్మా కంపెనీలను తెచ్చారు. దీనితో రియల్ ఎస్టేట్, పరిశ్రమలు పెరిగాయి. పి.జనార్దనరెడ్డి కృషితో నగరానికి తాగునీళ్లు వచ్చాయి. రాష్ట్ర ఖజానాకు 65శాతం ఆదాయం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే.. నాటి సీఎంల ముందుచూపుతోనే వస్తోంది. న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. ఇందుకు అవసరమైన దాదాపు 40%-%50 వేల ఎకరాల భూమికిగాను దాదాపు 15 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సహకరించాలి. ఇబ్రహీంపట్నంలో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో వెజిటబుల్, ఫ్రూట్ మార్కెట్లు, డెయిరీ, పౌల్ట్రీ, మీట్.. ఇలా అన్ని ఉత్పత్తులు ఒకేచోటికి తెస్తాం. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తాం.

**గప్పాలతోనే పదేళ్లు గడిపారు**

గత ప్రభుత్వంలో సీఎం గప్పాలతోనే పదేళ్లు గడిపారు. హుస్సేన్‌సాగర్‌ను శుద్ధిచేస్తామని మురికికూపంగా మార్చారు. ఆ పార్టీ వాళ్లు సెల్ఫీలు తీసుకునే, ట్విట్టర్‌లో పెట్టుకునే శిల్పారామం, ట్యాంక్‌బండ్ కూడా కాంగ్రెస్ అభివృద్ధి చేసినవే. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దెబ్బతిన్నదని విష ప్రచారం చేశారు. గత ప్రభుత్వం ఉన్న 2023 ఏప్రిల్%-%సెప్టెంబర్ మధ్య కంటే.. తమ ప్రభుత్వం వచ్చాక అదే సమయంలో 29శాతం అభివృద్ధిని రియల్ ఎస్టేట్ రంగం సాధించింది. బీఆర్ఎస్ గతంలో చేసింది అంతా అప్పులు, తప్పులే. అధికారం పోయాక జ్ఞానోదయమై ఏవైనా సూచనలు చేస్తామంటే అభ్యంతరం లేదు. మేం చేసేది నచ్చకపోతే... వారి విధానాలేమిటో, ఎన్ని నిధులు అవసరమో చెప్పాలి. అవి సహేతుకమైతే, ప్రజలకు ఉపయోగపడేవే అయితే భేషజాలు లేకుండా అమలుచేస్తాం. ఇందుకోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఉప సంఘం వేస్తున్నాం. అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం. బీఆర్ఎస్, బీజేపీ వారి ప్రతిపాదనలు పంపాలి.

## ఎకరం తిరిగివ్వాలని నాగమణి ఒత్తిడి చేయడంతోనే!

ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం పరిధిలోని రాయపోల్‌లో పోలీస్ కానిస్టేబుల్ కొంగర నాగమణిని పథకం ప్రకారమే తమ్ముడు పరమేశ్ హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సంచలనం రేపిన ఈ హత్యకు కులాంతర వివాహం, ఆస్తి తగాదాలే కారణం అని తేల్చా రు. ఈ హత్యకు సంబంధించి వివరాలతో కూడిన ప్రకటనను సీఐ సత్యనారాయణ మంగళవారం పత్రి కలకు విడుదల చేశారు. నిందితుడు పరమేశ్‌ను మంగళవారం ఉదయం రాయపోల్ సమీపంలోని జ నహర్ష ఫాం ల్యాండ్స్ పరిసరాల్లో అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. నిందితుడు పరమేశ్‌కు ఇద్దరు అక్కలు. పెద్ద అక్క హైమావతికి 2009లో వివాహం కాగా తన కుటుంబంతో ఆమె తుర్కయాంజాల్ ఉం టోంది. పదేళ్ల క్రితమే వీరి తల్లిదండ్రులు పద్మ, రమేశ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ తర్వాత పరమేశ్, నాగమణి.. నాయనమ్మ యాదమ్మతో కలి సి ఉంటున్నారు. 2014లో నాగమణికి ఎంపీ పటేల్‌గూడకు చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. పెళ్లి సమయంలో పసుపు, కుంకుమల కింద ఎకరా పొలం రాసిచ్చారు. భర్తతో మనస్పర్థలు రావడంతో నాగమణి భర్తకు దూరంగా హయత్‌నగర్‌లోని హాస్టల్లో ఉంటూ కోచింగ్ తీసుకుని 2020లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. ముందు పోస్టింగ్ కుషాయిగూడ కాగా, ఆ తర్వాత హయత్‌నగర్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. 2022లో భర్తతో విడాకులు తీసుకుంది. రాయపోల్‌లో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన వేరే కులానికి చెందిన బండారి శ్రీకాంత్‌తో పరిచయం ఏర్పడి ప్రేమకు దారితీసింది. విషయం తెలిసి ఊర్లో పరువు పోతుందని అతడితో స్నేహం వద్దని తమ్ముడు పరవేశ్ పలుమార్లు ఆమెను హెచ్చరించారు. ఆమె వినకపోవడంతో అప్పట్లో పసుపు, కుంకుమల కింద ఇచ్చిన ఎకరం భూమి తనకివ్వాలంటూ ఒత్తిడి తెచ్చి పరమేశ్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ తర్వాత గత నెల 10న యాదగిరిగుట్ట వద్ద నాగమణి, శ్రీకాంత్‌ను వివాహం చేసుకుంది. వీరు వనస్థలిపురం ఏరియా సహారా ఎస్టేట్స్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. అయితే అప్పట్లో తనకిచ్చిన ఎకరం భూమిని తిరిగి ఇవ్వాలంటూ నాగమణి తమ్ముడిపై ఒత్తిడి తేవడం మొదలెట్టింది. అసలే కులాంతర వివాహం చేసుకుని తనకు తలవంపులు తేవడమేగాక తిరిగి భూమి కావాలంటూ ఒత్తిడి తేవడాన్ని పరమేశ్ జీర్ణించుకోలేకపోయాడు. ఎలాగైనా ఆమెను మట్టుబెట్టాలనే నిర్ణయానికి వచ్చి అదనుకోసం వేచిచూడడం మొదలెట్టాడు.

# వీఆర్‌ఏ ల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని అదనపు రెవిన్యూ కలెక్టర్ వీర బ్రహ్మచారికి వినతి పత్రాన్ని అందచేసిన వీఆర్‌ఏ జేఏసీ




**మహబూబాబాద్ డిసెంబర్, 3(డైలీ రిపోర్ట్):** మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాలలో వీఆర్‌ఏలుగా పనిచేస్తున్న ఉద్యోగులు 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఏ లకు పే స్కేల్,వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది.ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఏ జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81,85లను విడుదల చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్ గా పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్,రెవెన్యూ శాఖతో పాటు,మున్సిపల్,ఇరిగేషన్,మిషన్ భగీరథ,విద్యా,వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది వీఆర్‌ఏలను ప్రభుత్వం సర్దుబాటు చేసింది.ఆ జీఓలో ఉన్న మిగతా 3,797 మంది వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 16 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది.జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 16 నెలలుగా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామని ప్రభుత్వ జీఓ లు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాక పోతుందా అని కొందరు,తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం,ఎకరం భూమిని రాసి ఇచ్చారు.అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చామని,ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా,మానసికంగా విఆర్ఏల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 280 మందికి పైగా విఆర్ఏ లు మరణించారని,ఇంకా అనేకమంది విఆర్ఏ లు అనారోగ్యాలకు గురవుతున్నారని పలుమార్లు ముఖ్యమంత్రి,మంత్రులను,రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి తమ సమస్యలు విన్నవించినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు.గత 16 నెలలుగా గతంలో 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఏ లు గా చేస్తున్నారని,వయస్సు పైబడి అనారోగ్యం పాలైనా,తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్ఏ లుగా విధులు నిర్వహిస్తున్నామని,61 సం?ల విఆర్ఏ ల వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత,అనుభవం అర్హతలున్న వారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు.ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని,వారసత్వ విఆర్ఏ ల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయాని,నూతన ప్రజా ప్రభుత్వం మా 3,797 మంది 61 సం లు వయస్సు పైబడిన విఆర్ఏ ల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి మా దళిత,బలహీన వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల విఆర్ఏ ల కుటుంబాలను ఆదుకోవలని ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, యాకయ్య,శ్రీకాంత్,గౌస్ పాషా,వెంకటనర్సు,రమేష్,యక్కమ్మ,వలి యాంబి,శైలజ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి

**శంకర్‌పల్లి డిసెంబర్ 03:(డైలీ రిపోర్ట్):** ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్ వో నాగేంద్ర బాబు, వైద్యాధికారి రేవతి రెడ్డి, ఏంఎల్ హెచ్ పి డా. ప్రియ, డా. ప్రశాంతి, డా. అనూష, వైద్య సిబ్బంది పుష్పలత, నాగరాజు, మన్సూర్, బలరాం, సుదర్శన్ రెడ్డి, సిహెచ్ఓ సంతోష పాల్గొన్నారు.

## 2 కే రన్ లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్




**శంకర్‌పల్లి డిసెంబర్ 03:(డైలీ రిపోర్ట్):** ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో 2 కె రన్ నిర్వహించారు. 2 కె రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఇంద్రారెడ్డి చౌరస్తా నుండి బీడియల్ చౌరస్తా వరకు 2 కె రన్ కార్యక్రమం జరిగింది. విద్యార్థులతో కలిసి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రజాపాలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలో ఉన్న పలు వార్డులలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా.. చెత్త బండిలోనే వేయాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# నర్సాపూర్ లో అర్బన్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

### సహకార సంఘ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు

**నర్సాపూర్ / మెదక్ , డిసెంబర్ 03:** నర్సాపూర్ మున్సిపల్ పట్టణ కార్యాలయ ఆవరణలో మంగళవారం నాడు అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై స్వయం సహకార సంఘ సభ్యులకు ?1.35(ఒక కోటి ముప్పై ఐదు లక్షల రూపాయల )చెక్కులను అందజేశారు .అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా పారిశుధ్య కార్మికుల కు హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పారిశుధ్య కార్మికుల కు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ కౌన్సిలర్ లు సునీత బాల్ రెడ్డి , సరిత ఆంజనేయులు , పంబల్ల బిక్షపతి, రాం చెందర్,సీనియర్ నాయకులు సత్యం గౌడ్,షేక్ హుస్సేన్,సూరారం నర్సింలు, చిరువెళ్ల ప్రసాద్ , జగుపతి ,జీవన్ రెడ్డి ,జితేందర్ రెడ్డి , జ్ఞానేశ్వర్ గుప్త , నాగరాజ్ గౌడ్ , యిమ్మడి శ్రీనివాస్ , తొంట వినయ్ , సలీం, సద్దాం , ఆనంద్ కుమార్ , కృష్ణా గౌడ్, సాయి గౌడ్ , సాకేత్ గౌడ్ ,సమీర్ ఉద్దీన్ ,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.






# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**సంగారెడ్డి అర్బన్, డిసెంబర్ 3 (డైలీ రిపోర్ట్) :** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సంస్థ సేవాధికార చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్ మంగళవారం నాడు సంగారెడ్డి పట్టణం నందు గల సవిత విభిన్న ప్రతిభ వంతుల పాఠశాల నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ దినోత్సవంలో భాగంగా జడ్జి మాట్లాడుతూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పాఠశాల నడుపుతున్న వారికి పిల్లలకు వికలాంగులకు చదువు నేర్పుతున్న వారి హక్కుల కు భంగం కలిగించకుండా వారి భవిష్యత్తుకు తోడ్పడటం తో భాగం అయినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వికలాంగులకు భంగం కలిగించకుండా వారిని ఇబ్బంది పడకుండా చూడాలని వారికి ఎవరైనా ఉచిత న్యాయ సహాయం కావాల్సిన వారు మా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ ఉత్సవంలో జడ్జి రమేష్ సబితా పాఠశాల నిర్వహకులు వికలాంగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి..

**ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం: నీలం మధు ముదిరాజ్..**




**సంగారెడ్డి జిల్లా/పటాన్చెరువు బ్యూరో (డిసెంబర్ 3 )డైలీ రిపోర్ట్:** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.

# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటీ క్లబ్ వాతావరణ పవన సూచిక ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవగాహన కార్యక్రమం





**మహబూబాబాద్, డిసెంబర్ 3 (డైలీ రిపోర్ట్):** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి గ్రామంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా కో - ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని,విద్యార్థుల్లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో వారి వారి నైపుణ్యాలను వెలికి తీస్తూ వారిని ఆ వృత్తిలో రాణించే విధంగా తమ వంతు చేయూత మన్నించుటలో భాగంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలు ఎలా చేశారనే దాని గురించి క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల ప్లాస్టిక్ ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మహారాష్ట్ర నుండి క్రియేటివ్ క్లబ్ సంబంధించిన బృందం రమేశ్వర గిరి,శ్రావణ విజిటింగ్ చేసి పిల్లలతో మాట్లాడుతూ వివిధ రకాల సైన్స్ గురించి పరిశీలించి అవగాహన కల్పించారు.స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నాయక్ ఈ స్వచ్ఛంద సంస్థ చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమాన్ని తిలకించి పిల్లలకు వివిధ రకాల అవగాహన కల్పిస్తున్నారని అభినందించారు.క్రియేటివ్ క్లబ్ టీం లీడర్స్ తాటి మల్లయ్య,శ్రీహరి సింగు మరియు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,పిల్లలు వారి యొక్క అభిప్రాయాన్ని మాటల్లో వర్ణించ లేక పోయారని,ఇలాంటి ఎక్స్పర్మెంట్స్ మేము ఎప్పుడు ఎక్కడ చూడలేదని,టీవీలలో,పేపర్లో చూడడం తప్ప మేము ఎప్పుడూ ఇలా చేయలేదని,క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల ప్లాస్టిక్ రీసైక్లింగ్ పిల్లలు చేస్తుంటే మాకు చాలా ఎక్సైట్మెంట్ గా అనిపించిందని ఇలాంటి రకరకాల ఎక్స్పరిమెంట్స్ మాకు ఎప్పుడు నేర్పిస్తూ ఉండాలని పిల్లలు కోరుకున్నట్లు జిల్లా కో - ఆర్డినేటర్ స్రవంతి తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ /మెదక్ డిసెంబర్ 03 ( డైలీ రిపోర్ట్):** ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను వివిధ గ్రామాల వారిగా ఉన్న లబ్ధిదారులకు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత లక్ష్మారెడ్డి మంగళవారం నాడు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు .వారి వివరాలు ఇలా ఉన్నాయిలికౌడిపల్లి మూత్రాజు పల్లికి గ్రామానికి చెందిన ఎస్.అశోక్ గౌడ్ కి ?60,000/బి అరవై వేల రూపాయల చెక్కును లిఏ.మంజుల భర్త:లక్ష్మి నారాయణ కి ?60,000/బి అరవై వేల రూపాయల చెక్కు ( బ్రాహ్మణ పల్లి నర్సాపూర్ మండలం )లిఏ.సత్యా గౌడ్ తండ్రి :సాయి గౌడ్ బ్రాహ్మణ పల్లి నర్సాపూర్ మండలం వారికి మంజూరైన ?60,000 /బి అరవై వేల రూపాయల చెక్కును.ముంద్రాతి లచ్చయ్య తండ్రి :బాలయ్య కి ?60,000/బి అరవై వేల రూపాయల చెక్కు ను పిల్లుట్ల గ్రామం. లిఎం.పద్మ భర్త: దుర్గ్య కి మంజూరైన ?60,000/బిఅరవై వేల రూపాయల చెక్కు (శివ్వంపేట మండలం) లి ఎస్.పోచాగౌడ్ తండ్రి : అంజా గౌడ్ శివంపేట్ 4 వ వార్డు కి చెందిన వ్యక్తికి?51,000/ బియాభై ఒక్క వేల రూపాయల చెక్కు నులివీ శేఖర్ తిమ్మాపూర్ కి మంజూరైన ?14,500/లిటీ.రవి కుమార్ ( నాగులపల్లి నర్సాపూర్ మండలం)కి ?33,000/బి ముప్పై మూడు వేల రూపాయల చెక్కును లిపీ .జంగమ్మ నర్సాపూర్ పట్టణానికి చెందిన వారికి ?27000/బి ఇరవై ఏడు వేల రూపాయల చెక్కు ను లిబీ.దేవమ్మ నర్సాపూర్ కి ?12000/బి పన్నెండు వేల రూపాయల చెక్కు ను లిపీ.అఖిల శివాలయం వీధి నర్సాపూర్ కి ?13,500/బి పదమూడు వేల ఐదు వందల రూపాయల చెక్కును.... లిబీ.జాలి కి ?15000/బి పదిహేను వేల రూపాయల చెక్కును( కిషన్ గడ్డ, కౌడిపల్లిమండలం)లినర్సాపూర్ మండలం తుల్జారామ్ పేట కి చెందిన ఎస్.ధన్సింగ్ కి ?42,000/బి నలభై రెండు వేల రూపాయల చెక్కును లిశివంపేట మండలం పిల్లల కి చెందిన కే.స్పందన కి ?21,000/బి ఇరవై ఒక్క వేల రూపాయల చెక్కును లిశివంపేట మండలం రూప్ సింగ్ తాండా కి చెందిన పీ.తక్రియా నాయక్ కి ?25,500/బి ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయల చెక్కును లిశివంపేట దేవమ్మ గూడెం కి చెందిన కే.కార్తీక్ కి ?42,000/బి నలభై రెండు వేల రూపాయల చెక్కును లిశివంపేట కి చెందిన బీ.నర్సింలు కి ?11,500/బి పదకొండు వేల ఐదు వందల రూపాయల చెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ సీనియర్ నాయకులు



సత్యం గౌడ్,షేక్ హుస్సేన్,సూరారం నర్సింలు,గూడూరు యాధా గౌడ్ , చిరువెళ్ళ ప్రసాద్ , కిషోర్ గౌడ్ ,వంజరి శ్రీను,చింత స్వామి ,సార రామా గౌడ్ ,గుంజరి ప్రవీణ్ , ప్రతాప్ గౌడ్ ,జీవన్ రెడ్డి , తొంట వినయ్,సద్దాం, సలీం ఆనంద్ రావు ,కృష్ణా గౌడ్ ,తాజా మాజీ సర్పంచ్ లు సామ్యా నాయక్ , ఉమ్లా నాయక్,రవి కుమార్,వెంకట్ గౌడ్ ,శివ కుమార్,నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరుకావడం జరిగింది .

## జాతీయ రహదారులకు సంబంధించిన

# సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఢిల్లీ /ఏలూరు, డిసెంబరు 3:** ఏలూరు పార్లమెంటు పరిధిలో జాతీయ రహదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని రవాణా భవన్ లో కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. NH - 216A, NH - 216 H, NH - 365BG, NH - 365 BB & NH -16 పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు.లి NH - 216 A లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించడానికి పోలీసు పెట్రోలింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెంచాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.లి ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలను, భీమడోలు, కూరెళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేలను నిర్మించాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు..

- బ్లైండ్ స్పాట్ బాధిత గ్రామాల ప్రజలు సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్లు నిర్మించాలని, భీమడోలు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉన్న పుంతకు మార్చాలని, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు..
- ఏడు బ్లైండ్ స్పాట్ వద్ద ఫ్లై ఓవర్లు లేదా సబ్‌వేల నిర్మాణం కోసం అంచనాలను సిద్ధం చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ కోరారు.
- తన విజ్ఞప్తులకు కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ స్పందించి అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.
- ఏలూరు జిల్లా కొత్తగూడెం, దెందులూరు మండలం సీతంపేట లో 2020-2023 మధ్యకాలంలో రోడ్డు పనులు చేపట్టినా, సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో, విద్యార్థులు, కూలీలు, 200 గ్రామాల ప్రజలు రహదారి దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని, గత రెండేళ్లలో 10 మంది మృత్యువాత పడగా 40 మంది గాయపడ్డారని, సమస్య తీవ్రతను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు.
- NH -16 సీతంపేట జంక్షన్ వద్ద 4 మీటర్ల ఎత్తు బాక్స్ కల్వర్ట్ లేదా పాప్, కాప్ నిర్మాణం, గుండుగొలను దేవరపల్లి-కొవ్వూరు సెక్షన్‌లో విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఓవర్‌బ్రిడ్జి మధ్య సర్వీస్ రోడ్డు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి విన్నవించారు.
- గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు NH-16లో అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తూ చర్యలు తీసుకోవాలని విన్నవించారు.
- ఖమ్మం నుండి దేవరాపల్లి ఎన్ హెచ్ 365 BG గ్రీన్‌ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో సి ఎచ్ 92౦150 నుంచి 93౦450 మధ్య ఉన్న పామాయిల్, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రహదారిని నిర్మించాలని రైతుల తరపున ఎంపీ అభ్యర్థించారు..
- ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం-దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని, ప్రతిపాదిత సర్వీస్ రోడ్లు నిర్మించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు.
- ఖమ్మం-దేవరపల్లి ఎక్స్‌ప్రెస్‌వే, నిర్మాణంలో ఉన్న 4-లేన్ యాక్సెస్-నియంత్రిత హైవే మరియు చింతలపూడి మండలం గురుబట్లగూడెం నుంచి రేచర్ల-గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.
- లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు.
- చింతలపూడి మండలం లింగగూడెం, కమలాపురం, రాఘవాపురం గ్రామాల రైతులు సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో పామాయిల్ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు.
- జీలుగుమిల్లి నుండి కొవ్వూరు రోడ్డు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365 బీ బీ ప్రాజెక్ట్ మొదట కన్నాపురం మీదుగా వెళ్లాల్సి ఉండగా హైవే అలైన్‌మెంట్‌ను కన్నాపురం గ్రామానికి ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, మొదట ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ను పరిగణనలోకి తీసుకుని కన్నాపురం మీదుగా హైవే వెళ్లేలా అనుమతించాలని ఎంపీ మంత్రికి విన్నవించారు.
- మచిలీపట్నం పోర్టుకు కార్గోను రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి లక్ష్మీపురం - పెదన NH-216H రహదారిలో తుక్కులూరు-అన్నవరం మధ్యలో రహదారికి ఇరువైపులా (కీ మీ69 నుంచి కీ మీ75 వరకు ) 6 కిలో మీటర్ల మేర సర్వీస్ రోడ్డు, నూజివీడు - ఏలూరు వయా ముసునూరు రహదారిలో తుక్కులూరు( హనుమాన్ జంక్షన్ - నూజివీడు కూడలి రోడ్డు)వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలని, రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కిమీ స్టోన్ నంబర్ 70.465 వద్ద ఉన్న కల్వర్ట్‌ను తక్షణమే కూల్చివేసి, కిమీ స్టోన్ నంబర్ 70.385 వద్ద కల్వర్టు నిర్మించి వరదనీటి ప్రవాహాన్ని మళ్లించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## కాశీపూర్ లోని కేజీబీవీ లో సిఆర్టి మ్యాథ్స్,ఫిజిక్స్ ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి అర్బన్, డిసెంబర్ 03:** కాశీపూర్ లోని కేజీబీవీ లో ఖాళీగా ఉన్న సి ఆర్టి మ్యాథ్స్, సిఆర్టి ఫిజికల్ సైన్స్, ఉర్దూ మీడియం ఇంగ్లీష్ మీడియం ఉద్యోగానికి అతిథి ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు ముస్లిం మైనారిటీ మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మీరాబాయి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు ప్రస్తుత విద్యా సంవత్సరం విధులు నిర్వహించాలిసి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి అర్హులైన అభ్యర్థులు రెండు రోజుల గడువులో దరఖాస్తులు కేజీబీవీ లో సమర్పించాలని కోరారు.



# ప్రభుత్వ వైఫల్యాలపై పటాన్ చెరువులో బిజెపి బైక్ ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మండల బిజెపి నాయకులు**

**సంగారెడ్డి జిల్లా/పటాన్చెరువు బ్యూరో (డిసెంబర్ 3) డైలీ రిపోర్ట్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంవత్సరం వైఫల్యాలను ఎండగడుతూ ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో అమీన్పూర్ మండలంలో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించు కోని అలాగే పటాన్చెరు అసెంబ్లీ హెడ్ కొటర్లో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , రాష్ట్ర నాయకులు ఆదెలి రవీందర్, ఎడ్ల రమేష్, అందూరు నర్సింగరావు, మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 6.గ్యారంటీల పేరుతో ఎన్నో అబద్ధాలను ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలోతొక్కి అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించడం కోసమే బీజేపీ బైక్ ర్యాలీ మరియు బహిరంగసభలకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల సెక్రెటరీ నల్లగొని రాజ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, జయ బాలరాజ్ ,మండల యువమోర్చా అధ్యక్షులు వెంకటేష్ ,మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి ఈర్ల లీఖిల్ ముదిరాజ్ ,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు ,మండల బీసీ మోర్చా అధ్యక్షులు బాల మురళి కృష్ణ గౌడ్ భూత్ అధ్యక్షులు రాములు, నాగేంద్రబాబు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంత్య క్రియలు నిర్వహించిన ఎం డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు

**అందరూ ఉండి కూడా అనాథల తనువు చాలించిన కైలాష్**



**సంగారెడ్డి జిల్లా/పటాన్చెరు బ్యూరో (డిసెంబర్ 3) డైలీ రిపోర్ట్:** బీహార రాష్ట్రంలోని కటియార్ జిల్లా చత్రియాపిర్ గ్రామానికి చెందిన కైలాష్ వయస్సు 25 సం, పొట్టకూటి కోసం హైదరాబాద్ వచ్చి మియాపూర్ వద్ద ఒక 28 ఫ్లోర్ల అపార్ట్మెంట్ లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించి సాగిస్తూ ఉండేవాడు. ప్రతిరోజు లాగానే నిన్న కూడా రాత్రి డ్యూటీ కోసం వెళ్ళిన కైలాష్ 28వ ఫ్లోర్ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. దీనికి సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అవ్వగా కైలాష్ సోదరుడు ఇక్కడే ఉంటున్నాడు. కుటుంబీకులు బీహార్ రాష్ట్రంలో ఉండగా వాళ్లకి అక్కడ నుంచి ఇక్కడి వరకు వచ్చే ఆర్థిక స్తోమత సరిపోక ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

# ప్రభుత్వ వైఫల్యాలపై గుమ్మడిదల మండలంలో బీజేపీ బైక్ ర్యాలీ

**సంగారెడ్డి /గుమ్మడిదల డిసెంబర్ 3 (డైలీ రిపోర్ట్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం వైఫల్యాలను ఎడగడుతూ బిజెపి నిర్వహించిన బైకు ర్యాలీలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నర్సంపల్లి రాజిరెడ్డి హాజరై మాట్లాడారు 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 6 గ్యారెంటీ పేరుతో ప్రజలని మోసం చేసిందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కేవలం అధికార మార్పిడి మాత్రమే జరిగింది కానీ పరిపాలన కాదు అని అన్నారు కెసిఆర్. రేవంత్ రెడ్డి. తెలంగాణ సంపదను దోచుకోవడంలో పోటీ పడుతున్నారు అని అన్నారు అప్పుడు కాలేశ్వరం పేరుతో కేసీఆర్ కుటుంబం దోచుకుంటే ఇప్పుడు రేవంత్ రెడ్డి క కుటుంబం మూసి పేరుతో దోచుకుంటుంది ఈరోజు మీరు రైతు పండుగ పేరుతో సంబరాలు చేస్తున్నారు అని ప్రశ్నించారు రైతుబంధు ఇవ్వకుండా నటించెన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం ద్వారా ఇస్తామని చెప్పి ఇప్పటివరకు తెలంగాణలో ఎంతమందికి ఇచ్చారని ప్రజలకు మహిళలకు గ్రామాలలో సమాధానం చెప్పాలని అన్నారు విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తాం అని చెప్పి కనీసం నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు మహాలక్ష్మి పేరుతో మహిళలకు తులం బంగారం పేరు చెప్పి మోసం చేస్తున్నారన్నారు. ఒక్క సంవత్సరం కాలంలో సాధించినది ఏమిటని సంబరాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కావాలి ఐలేష్. ప్రధాన కార్యదర్శి బి , రామ్ రెడ్డి . భాస్కర్ గౌడ్. నర్సంపల్లి రాజిరెడ్డి. సిహెచ్ యాదగిరి ముదిరాజ్. %దీ% రాఘవరెడ్డి. ఉదయ్ కుమార్. చింతల కృష్ణ ముదిరాజ్. విజయ్ కుమార్ యాదవ్. రాజశేఖర్. సాయికుమార్. మండల సీనియర్ కార్యకర్తలు. బూత్ అధ్యక్షులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707